
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.2, కనిష్ఠం 17.9
నిర్మల్ జిల్లా వార్తలు
8
సోమవారం 15 జనవరి 2024



ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి: ఎమ్మెల్యే

భైంసా, జనవరి 14: ఉద్యోగులు అంకితభావంతో విధులను నిర్వర్తిస్తూ సమాజసేవకు పాటుపడాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్‌రామరావ్ పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం భైంసాలో అరే మరాఠా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తోడ్పాటునిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు నర్వాడే వసంత్‌రావ్ పాటిల్, అధ్యక్షులు హన్మంత్‌రావ్ పాటిల్, కార్యదర్శి గంగాధర్ పాటిల్, సంయుక్త కార్యదర్శి శోభాన పాటిల్ పాల్గొన్నారు.



- జిల్లాలో అడ్వాన్సుల రూపంలో ప్రజాధనాన్ని వాడుకున్న సర్పంచులు
- కలెక్టర్ వెసులుబాటుతో రూ.5.13 కోట్ల అడ్వాన్సులు ఎత్తిన వైనం
- ఆ నిధులతోనే శ్మశానవాటికలు, డంపింగ్ యార్డ్‌ల నిర్మాణం
- మొదటి బిల్లు రాగానే చెల్లించాలని సర్పంచ్‌లకు అప్పుడే ఆదేశాలు
- మూడున్నరేళ్లు దాటినా చెల్లించని పలువురు సర్పంచ్‌లు
- ఈ నెలాఖరుకు ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం
- అధికారుల తీరుపై జిల్లాలో వెల్లువెత్తుతున్న విమర్శలు

ముందస్తు అడ్వాన్సులు రికవరీ అయ్యేనా?



ఖానాపూర్, జనవరి 14: సామాన్యుడు ఇంటి టాక్స్ కట్టకుంటేనే బిల్లు కట్టాలని ముప్పుతిప్పలు పెట్టే అధికారులు ప్రజాప్రతినిధులకు మాత్రం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.కోట్లు ఖర్చు చేసేకునే వెసులుబాటు కల్పించడం పలు సందేహాలకు తావిస్తోంది. జిల్లాలో జూలై 2020లో అప్పటి కలెక్టర్ సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీ ఖాతాల నుంచి డబ్బులను డ్రా చేసుకొని గ్రామాల్లో అభివృద్ధి పనుల తాలూకు కాంట్రాక్టు పనులను నిర్వహించుకునే వెసులుబాటు కల్పించారు. అప్పటి కలెక్టర్ మానవతాదృక్పథంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్‌లు, అధికారులు చెప్పుకున్నారు. అసలే కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పడడం.. ఆపై పలు ప్రాంతాల్లో సర్పంచ్‌లు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో వారి వద్ద డబ్బులు లేకపోవడంతో గ్రామాల్లో డంపింగ్‌యార్డ్‌లు, శ్మశాన వాటికల నిర్మాణం నిలిచిపోయాయి. దీంతో అప్పటి కలెక్టర్ ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్‌లు, శ్మశాన వాటికలను నిర్మించుకునేందుకు గ్రామ పంచాయతీ నిధుల నుంచి అడ్వాన్సుల రూపంలో కొంతసొమ్మును వాడుకునేందుకు సర్పంచ్‌లకు అవకాశం ఇచ్చారు. ఈ దిశగా అధికారులతో అంతర్గతంగా నిర్వహించిన సమావేశాలలో మౌఖికంగా ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా పంచాయతీ అధికారులు సర్పంచ్‌లకు అడ్వాన్సులు తీసుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో జిల్లావ్యాప్తంగా 330 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు వారి అవసరాల మేరకు అడ్వాన్సులు తీసుకున్నారు. అయితే ఇప్పటివరకు ఎంతమంది సర్పంచ్‌లు తీసుకున్న అడ్వాన్సులను చెల్లించారో అధికారుల వద్ద కనీస లెక్కలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

330 జీపీలు.. రూ.5.13 కోట్ల బకాయిలు

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జీపీలను ఏర్పాటు చేసింది. గ్రామ పంచాయతీల ఏర్పాటు అనంతరం ప్రతీ గ్రామంలో డంపింగ్ యార్డ్‌లు, శ్మశాన వాటికలను నిర్మించాలని నిర్ణయించింది. దీనికోసం పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. దీంతో జిల్లాలో ప్రతీ గ్రామంలో డంపింగ్‌యార్డ్‌లు, శ్మశానవాటికల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ ఆయా మండలాల ఎంపీడీవోలకు, ఎంపీవోలకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో కొత్త జీపీల సర్పంచ్‌లు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో ముందస్తుగా నిధులు వెచ్చించి పనులు చేసే పరిస్థితి లేదని చేతులు ఎత్తేశారు. దీంతో కలెక్టర్ జీపీ నిధుల నుంచి అడ్వాన్సుల రూపంలో సర్పంచ్‌లు తీసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో జిల్లావ్యాప్తంగా 330 జీపీల్లో సర్పంచ్‌లు రూ.5కోట్ల 13లక్షల 55వేలను అడ్వాన్సు రూపంలో తీసుకున్నారు. 2020 జూలై నుంచి నవంబరు నెలవరకు జిల్లావ్యాప్తంగా బాసరలో 13మంది సర్పంచులు, భైంసాలో 10 మంది, దస్తూరాబాద్‌లో 9 మంది, కుభీర్‌లో 25 మంది, తానూర్‌లో ఐదుగురు, కడెంలో 34 మంది, ఖానాపూర్‌లో 23 మంది, దిలావర్‌పూర్‌లో 12 మంది, కుంటాలలో 13 మంది, లక్ష్మణచాందలో 8 మంది, లోకేశ్వరంలో ఏడుగురు, మామడలో 33 మంది, నర్సాపూర్(జి)లో 9మంది, నిర్మల్‌లో 9 మంది, పెంబిలో 42 మంది, సారంగాపూర్‌లో 36 మంది, సోన్‌లో 8 మంది సర్పంచ్‌లు శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్‌ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ ఖజానా నుంచి అడ్వాన్సులను తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

సమాచారం అడిగాం.. ఇంకా ఇవ్వలేదు..

శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి

శ్మశానవాటికలు డంపింగ్‌యార్డ్‌ల నిర్మాణం కోసం అడ్వాన్సులు తీసుకున్న సర్పంచ్‌లలో ఇప్పటివరకు ఎంతమంది చెల్లించారో.. ఎంతమంది బకాయిలు ఉన్నారో.. తెలపాలని మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశాం. ప్రజాపాలన సభలు ఉండడంతో వివరాలు పంపించలేకపోయారు. వివరాలు తెప్పించుకొని నిధులను రికవరీ చేస్తాం.

మూడున్నరేళ్లు గడిచినా రాని అడ్వాన్సులు

అభివృద్ధి పనులు ఆగిపోవద్దనే ఉద్దేశంతో అప్పటి కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సర్పంచ్‌లకు అడ్వాన్సుల రూపంలో వెసులుబాటు కల్పిస్తే కొంతమంది సర్పంచ్‌లు మాత్రం అప్పటి అధికార పార్టీని అడ్డం పెట్టుకుని తీసుకున్న అడ్వాన్సులను తిరిగి చెల్లించేందుకు మీనమేషాలు లెక్కించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో సర్పంచ్ వారి అవసరాలను బట్టి జిల్లా వ్యాప్తంగా రూ.50వేల నుంచి 4లక్షల వరకు గ్రామ పంచాయతీ నిధులను శ్మశానవాటికలు, డంపింగ్ యార్డ్‌ల నిర్మాణం కోసం ఉపయోగించినట్లు అధికారులు లెక్కలు చెప్తున్నాయి. మొదటి బిల్లు సర్పంచ్ ఖాతాలో జమ కాగానే తిరిగి ఈ అడ్వాన్స్‌ను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని కలెక్టర్ ఆదేశాలు సైతం జారీచేశారు. ఈ ఆదేశాలతో సగానికి పైగా మంది సర్పంచ్‌లు తీసుకున్న అడ్వాన్స్ డబ్బులను చెల్లించినప్పటికీ ఇంకా కొంతమంది సర్పంచ్‌లు మాత్రం ఇప్పటివరకు చెల్లించలేదని చెబుతున్నారు.

అధికారుల వద్ద వివరాల్లేవ్..

జిల్లాలో 330మంది సర్పంచ్‌లు అడ్వాన్సు తీసుకున్న నిధులను ఎంతమంది తిరిగి చెల్లించారనే లెక్కలు అధికారుల వద్ద కరువైంది. రెండు మండలాల్లో 'ఆంధ్రజ్యోతి' వివరాలు సేకరించగా ఖానాపూర్, కడెం రెండు మండలాల్లోనే 22మంది సర్పంచ్‌లు ఇంకా అడ్వాన్స్ చెల్లించలేదని తేలింది. జిల్లావ్యాప్తంగా ఇంకా ఎంతమంది అడ్వాన్స్ చెల్లించాల్సి ఉందోనని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. పూర్తి వివరాలు జిల్లాస్థాయి అధికారులకు అందజేయాలని కోరుతున్నా ఆయా మండలాల నుంచి సమాచారం రావడం లేదని జిల్లా అధికారులు చెబుతుండడం పలు విమర్శలకు తావిస్తోంది. రూ.100 బకాయి ఉంటేనే గ్రామ పంచాయతీలో సామాన్యులను ఇబ్బందులు పెట్టే పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు బకాయిలు చెల్లించని విషయాలను ఉన్నతాధికారులకు ఎందుకు చెప్పడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలస్థాయిలో ఉన్న కొంతమంది అధికారులు బకాయిలు చెల్లించని సర్పంచ్‌లతో సత్సంబంధాలు కలిగి ఉండడంతోనే ఈ బకాయిలు పేరుకుపోతున్నాయని చెబుతున్నారు. పూర్తివివరాలు జిల్లాస్థాయి అధికారులకు అందజేయాలని కోరినప్పటికీ ఆయా మండలాల నుంచి సమాచారం రావడం లేదని జిల్లా స్థాయి అధికారులు చెబుతుండడం పలు విమర్శలకు తావిస్తోంది.

నాటి ప్రభుత్వం అండతో తప్పించుకున్నారా?

క్షేత్రస్థాయిలో మెజారిటీగా గెలుపొందిన సర్పంచ్‌లు అంతా అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందినవారే కావడంతో అధికారులు సర్పంచ్‌లు తీసుకున్న అడ్వాన్స్ వసూలు చేయడంలో ఒత్తిడి చేసేసాహసం చేయలేదని పలువురు చెప్తున్నారు. పలుచోట్ల అలా ఒత్తిడి చేస్తే అప్పుడున్న పాలకులు అధికారులను మందలిచ్చినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుండడంతో కొత్త ప్రభుత్వమైనా ఈ నిధులను రికవరీ చేస్తుందా లేదా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు రికవరీ చేస్తే ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలకు కొంతైనా ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కమనీయం గోదా రంగనాథుల కల్యాణం

మామడ, జనవరి 14: మండలంలోని పొన్కల్ గ్రామంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. అర్చకులు రామచంద్ర చారి, విజయసారథి కళ్యాణం ఘనంగా జరిపించారు. 30 రోజులపాటు జరిగిన ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. పోతారం, అనంతపేట్, పొన్కల్ గ్రామాల ప్రజలందరూ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమేశ్వర్, ఆలయకమిటీ సభ్యులు శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గిరి, అడెల్లు, నర్సారెడ్డి, నాయకులు తిరుమల్, లక్ష్మినారాయణ, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో డీసీసీ అధ్యక్షుడు పూజలు

ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆలయంలో నిర్వహించిన గోదా రంగనాథ కల్యాణ మహోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంగు వినోద, లింగన్న, నాయకులు నర్సారెడ్డి, ఉమేష్ రెడ్డి, సల్కం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న భక్తులు

కుంటాలలో..

కుంటాల, జనవరి14: మండల కేంద్రం కుంటాల స్థానిక ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయంతో పాటు ఆయా గ్రామాలలో గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయంలో పలువురు గ్రామస్థులు పాల్గొని కల్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా నిర్మల్ జిల్లాకేంద్రంలోని బాగులవాడ రామాలయంలో కుంటాల మండల మాజీ ఎంపీపీ అరుణ రమణరావులతో పాటు కుటుం బ సభ్యులు మనీష, అకిల్ రావు పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.

ముగిసిన నాన్ మహరాజ్ జాతర

సారంగాపూర్, జనవరి 14: మండలంలోని బండరేవు తండాలో గల నాన్ మహరాజ్ జాతర ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ జాతర ప్రతీ ఏడాది ఆనవాయితీగా వారంరోజుల పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా వారం రోజులపాటు ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ప్రతీ రోజు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ నాన్ మహరాజ్ జాతరకు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు జాతర ముగింపు రోజు విందు కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు.

ఆలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

నాన్ మహరాజ్ ఆలయాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావుతోపాటు నాయకులు నక్క రాజన్న, బోలోజి నర్సయ్య, మారుతి, లక్ష్మణ్, విలాస్ రావులు దర్శించుకొని ఆలయంలో మొక్కులు మొక్కారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూచాడి శ్రీహరి రావును శాలువాతో సన్మానించారు.



తర్లపాడ్ గ్రామంలో భోగి మంటల వద్ద చిన్నారుల సందడి



గాలిపటాలు ఎగరవేస్తున్న యువకులు

ఘనంగా భోగి



ముగ్గులో రంగులు వేస్తున్న చిన్నారి

ఖానాపూర్, జనవరి14: మండలంలో ఆదివారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారు జామునే వాకిళ్లలో కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులను వేసుకున్నారు. మరికొంత మంది భోగి మంటలను వేసి సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. భోగి మంటల వద్ద చిన్నారుల సందడి కనిపించింది. మహిళలకు సకినాలు, అరిసెలు, గారెలు లాంటి పిండి వంటలు తయారీలో తలమునకలయ్యారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఓవైపు చిన్నారులు, యువకులు గాలి పటాలను ఎగరవేయడంలో బిజీబిజీగా గడిపారు. నిత్యం బిజీ బిజీగా గడిపే పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇతరత్రా పెద్ద పెద్ద కంపెనీలలో పని చేసే ఉద్యోగులంతా పట్టణాలను వీడి సంక్రాంతి పండుగ కోసం పల్లెలకు చేరారు. పలు గ్రామాల్లో గంగిరెద్దుల సందడి కనిపించింది. ఇలా సంక్రాంతి వేడుకలు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభ మయ్యాయి. పల్లెల్లో సంక్రాంతి సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది.

ముథోల్‌లో..

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



సకినాలు వేస్తున్న మహిళలు

స్థానిక ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులను వేసి సంక్రాంతి శుభాకాంక్షలు రాశారు. పిల్లలు, పెద్దలు గాలిపటాలను ఎగురవేశారు. చిన్న పిల్లలకు పెద్దలు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు. ప్రతీ ఇంటిలో పిండి వంటలు సంక్రాంతి ప్రత్యేకంగా సకినాలు చేయడంలో మహిళలు బిజీ అయ్యారు.

బోసిని సందర్శించిన ఉద్యమ చరిత్ర కమిటీ సభ్యులు

తానూర్, జనవరి14: మండలంలోని బోసి గ్రామాన్ని ఆదివారం ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చరిత్ర కమిటీ సభ్యులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చరిత్ర ముథోల్ నియోజకవర్గం గ్రంథ రచయిత కమిటీ రచయితలు జాదవ్ పుండలీక్ రావుపాటిల్, సోమ జనార్ధన్‌రెడ్డి సందర్శించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను సేకరణ భాగంగా గ్రామాన్ని సందర్శించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణగౌడ్ పాల్గొని ముథోల్ నియోజక వర్గంలోని ఉద్యమకారుల వివరాలను గ్రంథస్థం చేస్తున్నట్లు తెతలిపారు. ఉద్యమకారులు తమ వివరాలను లిఖిత పూర్వకంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారులు నక్కల మోహన్‌గౌడ్ చాదల భోజన్న, తుంగెన శంకర్, గాడే శికరప్ప, భామన్ రాఘవులు, రామ్నాథ్, మెత్కూరి వెంకటకిష్టయ్య, నాగేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

క్రీడలతో శారీరక దారుఢ్యం: ఏఎస్పీ

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఏఎస్పీ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్పీ



బహుమతులను అందజేస్తున్న ఏఎస్పీ

భైంసారూరల్, జనవరి14: క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని ఏఎస్పీ కాంతిలాల్ పటేల్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఏఎస్పీ కాంతిలాల్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువురి జట్ల మధ్య కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. విద్యతో పాటు ఆటపాటలతో పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని పేర్కొన్నారు. విజయం సాధించిన ఇరు జట్లకు బహుమతులు ఇవ్వబడునన్నారు. కార్యక్రమంలో భైంసా సీఐ నైలు, ఎస్సై శ్రీకాంత్, కుభీర్ ఎస్సై షరీఫ్, కుంటాల ఎస్సై హనుమండ్లు, యువకులు ఉన్నారు.

నేడు మకర సంక్రాంతి

నిర్మల్ కల్చరల్, జనవరి 14: హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో మకర సంక్రాంతి ఒకటి. మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతి అని పేర్కొంటారు. ముచ్చటగా మూడు రోజులపాటు సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. మొదటిరోజు భోగి కాగా, రెండోరోజు మకర సంక్రాంతి అది ఈరోజే. ఇక మూడోరోజు కనుమ పండుగ జరుపుకుంటారు. మకర సంక్రమణం రోజు సూర్యుడు తన ప్రచండ తేజస్సుతో దివ్యకాంతులతో ప్రవేశిస్తుంటాడని ఆధ్యాత్మిక వేత్తలు ఉవాచ, హేమంత రుతువులో పుష్యమాసంలో వచ్చే సంక్రాంతి రోజున జప, తప, పూజలు ఆధ్యాత్మిక సాధనలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. మకర సంక్రమణ మొదలు కర్కాటక సంక్రమణం వరకు ఉన్న కాలాన్ని ఉత్తరాయణ కాలమంటారు. ఉత్తరాయణం దేవతలకు ముఖ్యమైనది. ఈ రోజు నది, సముద్ర స్నానం ఆచరించి సూర్యదేవుడిని పూజిస్తూ అర్ఘ్యం సమర్పిస్తారు. పితరులకు తర్పణాలు వదలడం, దాన ధర్మాలు ఆచరించడం వల్ల విశేష పుణ్యఫలం లభిస్తుంది. నది స్నానం అవకాశం లేనప్పుడు ఇంట్లోనే తలస్నానం చేసి సూర్యదేవుడికి అర్ఘ్యం సమర్పించి కొలవాలి. సూర్యాష్టకం పఠించాలి. ఈ రోజు సిరులు పొంగుతాయని, పంట ధాన్యం సమకూరుతుందని రైతులు భావిస్తారు. ఎడ్లను పూజించడం, కోడిపందాలు, ఎడ్లపందాలు నిర్వహించి, గాలిపటాలను ఎగురవేస్తారు. పిండి వంటలు తయారు చేసుకొని కుటుంబ సభ్యులు, బంధువులతో ఉల్లాసంగా 3 రోజుల పండుగను ఆచారంగా జరుపుకుంటారు.

బెస్తవార్‌పేట్‌లో ముగ్గుల పోటీలు




ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

నిర్మల్ కల్చరల్, జనవరి 14 : సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆదివారం 25వ వార్డులోని బెస్తవార్‌పేట్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన రంగురంగుల రంగవల్లికలు చూపరులను ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యాక్రమంలో రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, న్యాయవాది కవిత, నిర్మల, కన్వీనర్ కల్పన, దారుకుల మహేష్, పతికే రమేష్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న గీతామూర్తి

సంక్రాంతి శుభాకాంక్షలతో
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
విశ్వనాథ్ - కూకట్‌పల్లి | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్

ACTION PACKED EMOTIONAL ENTERTAINER
సంక్రాంతి శుభాకాంక్షలతో
నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్

సంక్రాంతి శుభాకాంక్షలతో
SANKRANTI KING నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్



తాంసి(కె)లో అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్థులు

రాములోరి అక్షింతల ఊరేగింపు

భీంపూర్, జనవరి 14: మండలంలోని తాంసి (కె), టేక్డి రాంపూర్ గ్రామాలల్లో ఆదివారం రామ జన్మభూమి అయోధ్య రాములోరి అక్షింతలు ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలు, కరపత్రాలను కలిపి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్డి రాంపూర్ సర్పంచ్ గంగారాం, గ్రామ పెద్దలు కూనార్పు వినోద్, వైద్య రవీందర్, మట్ల శంకర్, హన్మంతరావు, ప్రభాకర్, భూషి, దేవిదాస్ కూనార్పు నిలేష్, అరవింద్, వాంఖడే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

● ఆయా గ్రామాల్లో అక్షింతల పంపిణీ

ఉట్నూర్: మండలంలోని లక్కేటిపేట, ఇంద్రవెల్లి మండలంలోని మర్కగూడ, సమాక గ్రామాలలో అఖిల భారత వనవాసి కల్యాణక్షేత్రం ఆధ్వర్యంలో అయోధ్య పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఉట్నూర్ మండలంలోని లక్కేటిపేటకు అయోధ్య అక్షింతలు చేరుకున్న వెంటనే గ్రామ గిరిజనులు ఆదివాసీ సాంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి స్థానిక ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు మంగళహారతులతో, పురుషులు భజనలతో గ్రామాల్లో స్వాగతం పలికారు. అనంతరం సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ వనవాసి కళ్యాణఆశ్రమం మాననియ సోమయాజులుజీ, మార్గదర్శకులు హిరోకుమ్రనాగు, క్షేత్ర శిక్ష ప్రముఖ వెంకటేశ్వర రావుదేశ్ పాండే, జిల్లా సహాయ కార్యవాహ చందాపూరే ఆకాశ్, సట్ల అశోక్, మెస్రం జంగు, మడావి మాణిక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని పార్డీకే గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామస్థులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అయోధ్య అక్షింతలకు ఉన్న ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. డప్పు వాయిద్యాలతో మంగళహారతులతో ఊరేగుతూ అక్షింతలను పంచారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ మిశ్రమ భూమన్న పటేల్, అమృతరావు, దేవరి బాజీరావులతో పాటు తుకారం దేవరావు, సురేష్, సోము, సంతోష్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



పార్డీ గ్రామంలో అక్షింతలను పంపిణీ చేస్తున్న గ్రామస్థులు

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

జైనథ్, జనవరి 14: మండలంలోని పెండల్‌వాడ గ్రామానికి చెందిన గేడం అక్షయ్(24) కడుపునొప్పి తాళలేక శనివారం రాత్రి ఓ పంట పొలంలోని వేపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. జైనథ్ మండల పోలీసులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మృతుడు అక్షయ్ తరచు కడుపునొప్పితో బాధపడుతు ఉండేవాడని బాధ భరించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని అన్నారు. తండ్రి రవీందర్ గత రెండు సంవత్సరాల కిందటే మరణించగా తల్లి అరుణతో వ్యవసాయ కూలీ చేస్తు జీవనం కొనసాగించే వాడు తెలిపారు. మృతుని అన్న దశరథ్ ఫిర్యాదు మేరకు ఆదివారం ఉదయం జైనథ్ ఎస్సై పురుషోత్తం సంఘటన స్థలానికి చేరుకుని శవపంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రి మార్చూరీకి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి రామన్న

జైనథ్, జనవరి 14: పండుగ పూట కుటుంబంలోని వ్యక్తులను కోల్పోయిన బాధపడు తున్న ఆ కుటుంబాలను మాజీ మంత్రి జోగు రామన్న ఆదివారం కలిసి వారిని పరామర్శించి వారికి ప్రగాఢ ధైర్యాన్ని చెప్పారు. జైనథ్ మండలంలోని జామ్ని గ్రామం దత్తగూడలో ఇటీవల గుండె పోటుతో మరణించిన కొండ్ర కేశవ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. పెండల్‌వాడ గ్రామానికి చెందిన గేడం అక్షయ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. రిమ్స్ మార్చూరిలో ఆయన మృతదేహాన్ని పరిశీలించారు. ఇరు కుటుంబాలకు రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, జగదీప్, పర్ధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేష్, డివిజన్ అధ్యక్షుడు గోడం గంగారాం, పర్ధాన్ సమాజ్, నాయకులు సిడాం రాకేష్, దేవిదాస్, గేడం విఠల్, గేడం శ్రీనివాస్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

..కాంగ్రెస్ నాయకుల పరామర్శ

తలమడుగు: మండలంలోని ఝరి గ్రామానికి చెందిన సిడాం మహేశ్(టీచర్) మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి అదే గ్రామానికి చెందిన మాచర్ల భగీరథ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తాంసి మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన చింతలపల్లి రవీందర్‌రెడ్డి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడె గజేందర్, తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణంలక్ష్మి రాజేశ్వర్, వాయిస్ ఎంపీపీ మాధవ్, ఝరి సర్పంచ్ రఘు, తేజాపూర్ సర్పంచ్ ప్రఫుల్‌రెడ్డి, సంకిడి ఎంపీటీసీ వెంకన్నయాదవ్, అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ సర్పంచ్ జనక్‌పటేల్, భోజారెడ్డి, మౌలాల, విలాస్, జైతు పటేల్, తదితరులు పాల్గొన్నారు.



జామ్నిలో మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న జోగు రామన్న



ఝరిలో బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నాయకులు

పండుగ పూట విషాదం

● రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

దస్తూరాబాద్, జనవరి14: మండలంలోని భూత్కూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్ (63) ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కుటుంబికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూత్కూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సంక్రాంతి పండుగకు ఇంటికి వస్తున్న తన కొడుకుని తీసుకురావడానికి జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో భూత్కూర్ పోచమ్మ టెంపుల్ మలుపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో కారులోనే స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన కారు అద్దాలను పగలగొట్టి బయటకు తీసి, కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పండుగ రోజు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మానవీయ దృక్పథంతో చూడాలి

● ఆదివాసీల అరెస్టుపై మానవ హక్కుల వేదిక సభ్యులు

వాంకిడి, జనవరి 14: పాలకులు, సమాజం పులులకు ఇచ్చే విలువను మనుషులకు ఇవ్వకపోవడం మాని మానవీయ దృక్పథంతో విషయాన్ని చూడాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధానకార్యదర్శి ఎస్ తిరుపతయ్య అన్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం దరిగాంలో ఈనెల 6, 8 తేదీల్లో మరణించిన రెండు పెద్ద పులల విషయంలో వాంకిడి మండలం రింగారెట్ గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులు ఉద్దేశపూర్వకంగా పులులు చంపినట్లు నేరం మోపి వారిని రిమాండ్‌కు పంపిన కేసులో ఆదివారం వారు నిజనిర్ధారణ జరిపారు. అనంతరం వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాంకిడి మండలం రింగారెట్, చెరుకుపల్లి, దరిగాం గ్రామాల నుంచి ఆదివాసీ ప్రజల పశువులు ఆహారం కోసం దరిగాం అటవీకి వెళ్తాయి. ఈ నేపథ్యంలో రింగారెట్ గ్రామానికి చెందిన కోవ గంగు ఆవు నెలరోజుల క్రితం దరిగాం అడవిలో తప్పిపోయింది. ఆవు తిరిగి వస్తుందేమోనన్న ఆశతో దాని యజమాని అటవీ అధికారులకు తెలియజేయలేదు. కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరిధిలోకి వచ్చే దరిగాం అడవిలో పులి చనిపోయిందనే సమాచారం గ్రామస్థులు ఇస్తే తప్ప అటవీ అధికారులకు తెలియలేదు. తదనంతరం వారు పులులు చనిపోవడానికి పరిసర ప్రాంతాల రైతులు లేదా పశువుల కాపరులే కారణమై ఉంటారని అనుమానంతో సిడాం రాము అనే 12 సంవత్సరాల బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని చేత కోవ గంగు, ఆత్రం జలపతులే పులుల మరణానికి కారణమని చెప్పించారు. కోవ గంగును, ఆత్రం జలపతితోపాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకొని చితకబాదారు. కేవలం దెబ్బలకు తట్టుకోలేక మాత్రమే తాము చేయని నేరాన్ని ఒప్పుకుంటున్నామని గంగు, జలపతులు చెప్పారని వారి బంధువులు మాకు తెలియజేశారు. కోర్టులో నేరం రుజువైనా, కాకపోయినా పులుల మరణాలకు గల కారణాలను, అడవుల్లో ఆదివాసీల పరిస్థితిని మానవీయ కోణంతో పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. అడవులు పులులకే కాదు ఆదివాసులకు కూడా మాతృస్థలాలని అడవుల్లో ఈ రోజు పులులకే కాదు ఆదివాసులకు, వారి పశుసంపదకు కూడా రక్షణ లేదన్నారు. గత సంవత్సరం సిడాం భీము అనే పత్తి రైతుపై పులి దాడిచేసి చంపేసింది. నెల రెండు నెలలకొక ఆవు లేదా ఎద్దు, ఇంకా గొర్రెలు, మేకలు పులుల బారిన పడి చనిపోతున్నాయి. పులుల బారినపడి చనిపోయే గొర్రెలు, మేకలకు పరిహారం ఇచ్చే వెసులుబాటు చట్టంలో లేదట.. కానీ మనుషులు, ఎద్దులకు మాత్రం ప్రభుత్వం, అటవీ అధికారులు నామమాత్రపు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. కానీ పులులు చనిపోతే మాత్రం ఆదివాసీ ప్రజలను జైళ్లకు పంపుతున్నారు. పాలకులు, సమాజం పులులకు ఇచ్చే విలువను మనుషులకు ఇవ్వకపోవడం మాని మానవీయ దృక్పథంతో విషయాన్ని చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాంబ్లీ అతీష్, సభ్యులు ఆత్రం సాయుధ, నూతన్, మరప సురేష్ ఉన్నారు.

కన్నుల పండువగా గోదాదేవి-రంగనాథుల కల్యాణం

● భారీగా హాజరైన భక్తులు
● మార్మోగిన శ్రీమన్నానారాయణ నామస్మరణం



ముస్తాబైన ఉత్సవ మూర్తులు



వివాహ వేడుకలు నిర్వహిస్తున్న పండితులు



వేడుకలకు హాజరైన భక్తులు

భైంసా, జనవరి14: పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదాదేవి-రంగనాథుల కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఉదయం ప్రారంభమైన మధ్యాహ్నం వరకు భక్తుల కోలాహలం మధ్య వైభవోపేతంగా జరిగాయి. వేడుకలలో భాగంగా ఉత్సవ మూర్తులను బాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో భక్తి గేయాలు ఆలపిస్తూ శోభాయాత్ర సాగారు. ఉత్సవ మూర్తులనే వేదికపైకి తీసుకువచ్చిన అనంతరం ప్రధాన అర్చకులు చక్రవర్తులు సంతోష్ కుమార్, అచార్య మల్యాల హరిబాబులు కల్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తితో భగవంతుడిని మెప్పించి తనకుతానై దేవుడే స్వయంగా వచ్చి గోదాదేవిని వివాహమాడిన సందర్భాలను తెలియచేస్తూ పండితులు గోదాదేవి కల్యాణోత్సవాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య వైభవోపేతంగా నిర్వహించారు. సాక్షాత్ భూదేవి అవతారంగా.. అండాళ అమ్మవారుగా కొనియాడబడే గోదాదేవికి ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పాలతో, వివిధ ఆభరణాలతో అలంకరించారు. గోదాదేవిని వివాహమాడ సంకల్పించిన రంగనాయక స్వామి నలుగురు శ్రీ వైష్ణవులను గోదాదేవి వద్దకు పంపి శ్రీవారి గుణగుణాలను వివరించడం, అన్ని వేదాలను అభ్యసించి.. భక్తితో శ్రీమన్నారాయణుడినే మెప్పించిన ఈమె గుణగణాలను దేవతల వద్ద వర్ణించిన తీరును వేదపండితులు చక్కగా వివరించారు. కళ్యాణోత్సవం అనంతరం కళ్యాణం జరిపించిన దంపతులకు, పూజల్లో పాల్గొన్న దంపతులతో పాటు ఆలయానికి వచ్చిన భక్తులందరితో శ్రీవారికి, అమ్మవార్లకు తలంబ్రాలు పోయించారు. రెండు చేతుల్లో తలంబ్రాలు పోసి పూజించబడిన కుడక, కొబ్బరికాయను ఉంచి శ్రీ గోదాదేవి- రంగనాథక స్వామిల అనుగ్రహాన్ని ప్రసాదించమంటూ వేడుకలు చేయించి అక్షింతలను చల్లించిన అనంతరం గోదాదేవి అమ్మవారితో కలిసి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి మహానివేదన చేసిన అనంతరం ప్రసాద వితరణ చేశారు. కన్నుల పండువగా సాగిన శ్రీ గోదాదేవి-రంగనాథుల కల్యాణోత్సవ మహోత్సవానికి పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను తీర్చుకున్నారు. శ్రీమన్నానారాయణ నామస్మరణతో ఆలయ ప్రాంగణ మార్మోగింది.

లభించని రెండు పులుల ఆచూకీ

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 14: కాగజ్‌నగర్ దరిగాం అటవీప్రాంతంలో విషాహారంతో రెండు పులులు మృతిచెందగా మిలిగిన పులుల ఆచూకీ లభించడంలేదు. వారంరోజులుగా గాలింపు కొనసాగిస్తున్నా ఎలాంటి ఫలితంలేదు. ట్రాకర్స్, వాచర్స్, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు దరిగాం అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. దరిగాం బురదమామిడి వద్ద చనిపో యిన ఆవు కళేబారాన్ని తింటుండగా ట్రాప్ కెమెరాల్లో నాలుగు పులులున్నట్టు సమాచారం. అందులో రెండు మృతిచెందగా మిగితా పులుల కోసం వందలాది ట్రాప్ కెమెరాలను అమర్చారు. దాదాపు 25మంది బృందాలతో అటవీప్రాంతాన్ని జల్లెడపట్టారు. అయినా ఎలాంటి ఫలితం లేదు. జిల్లా అటవీ శాఖ అధికారులు ఇక్కడే బసచేసి ఎప్పటికప్పుడు పులికోసం ఆరా తీస్తున్నారు.



అడవిలో బిగించిన ట్రాప్ కెమెరా

సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవాలి

● ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ సంఘచాలక్ నిమ్మల ప్రతాప్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

భైంసా, జనవరి 14: స్వయం సేవక్ సంఘ్ సభ్యులు ఆదర్శవంతమైన తీరుతో మార్గదర్శకమైన బాటలో సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కంకణబద్దులవ్వాలని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ సంఘచాలక్ నిమ్మల ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సుబాష్‌నగర్ విరాంజనేయ మందిరంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అధునిక విధానాలు, పాశ్చత్య దోరణుల మూలంగా రోజురోజుకు ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో సనాతనమైన దర్మాన్ని సంరక్షించేందుకు గాను బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందన్నారు. ఇదే క్రమంలో దేశంలో రోజురోజుకు మతమార్పిడీలు పెరుగుతున్న దృష్ట్యా వాటి నిరోధానికి సభ్యులు ప్రణాళికాబదంగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో ఆధునికత పేరిట పెరుగుతున్న పాశ్చాత్య ధోరణి విధానాలను వీడాలని అన్నారు. కులబేధాలను వీడనాడి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. స్వయంసేవక్‌సంఘ్ సభ్యులు సంఘటితంతో సమాజ అభివృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. సంక్రాంతి పర్వదిన విశిష్టతను వివరించి ప్రాముఖ్యతను తెలిపారు. పర్వదిన వేడుకల్లో సనాతమైన హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు ప్రస్ఫుటింపజేసేలా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. యువత సన్మార్గంలో పయనిస్తూ దేశ సేవకు అంకితభావంతో భాగస్వామ్యాన్ని అందించాలన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాగృతి పుస్తకాన్ని ఆవిష్కరించారు, కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ సాధుల కృష్ణదాస్, సరికొండ దామోదర్, గుజ్జల్‌వార్ వెంకటేష్, డా.మహిపాల్, నూకల సురేష్, ఉప్పు అరుణ్ రాజ్, సతీష్ దాత్రే, కదం దత్తురామ్ పాటిల్, డా.రామకృష్ణ గౌడ్‌తోపాటు మున్సిపల్ కౌన్సిలర్ చందులాల్, బీజేపీ ప్రతినిధులు రావుల పోశెట్టి, బాలాజీ సూత్రావే పాల్గొన్నారు.



సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డు కార్మికులు (ఫైల్)

లాభాల వాటా, బోనస్ కోసం ఎదురుచూపులు

మందమర్రి టౌన్, జనవరి 14: సింగరేణిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డు కార్మికులు దీపావళి బోనస్, 2022-23 లాభాల వాటాతోపాటు వేజ్‌బోర్డు, ఏరియర్స్ కోసం ఎదురుచూస్తున్నారు. విర మణ పొంది నెలలు గడుస్తున్నా వాటి చెల్లింపులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం డైరెక్టర్ బలరాంను కలిసి వినతి పత్రం సమర్పించారు. బెల్లంపల్లి రీజియన్‌లో రిటైర్డ్ కార్మికులంతా వారం రోజులుగా సమావేశాలు పెట్టి వారిబాధ లను వెల్లిబుచ్చు తున్నారు. మందమర్రిలో రెండురోజుల క్రితం అంబేద్కర్‌విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ విరమణపొందిన తర్వాత వచ్చిన డబ్బులు పిల్లల పెండ్లిలు, అప్పులకే సరిపోయాయని, డబ్బులులేక ఇబ్బందులు పడుతున్నారన్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికుల బాధలను అర్థం చేసుకోవాలని వారు పేర్కొంటున్నారు.

ఆర్కే5 గనిలో బండకూలి కార్మికుడికి తీవ్రగాయాలు

శ్రీరాంపూర్, జనవరి14: శ్రీరాంపూర్‌లోని ఆర్కే5 గనిలో బండకూలి కార్మికుడు తీవ్రంగా గాయప డ్డాడు. సహచర కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. జరుపుల నాగేష్ అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు శనివారం నైట్‌షిఫ్ట్ డ్యూటీకి వచ్చి, యాక్టింగ్‌కోల్‌కట్టర్‌గా విధులు నిర్వహించేందుకు వెళ్లాడు. తెల్లవారుజామున 4.40 గంటల ప్రాంతంలో బ్లాస్టింగ్ జరుగగా, చటాయి చేసేందుకు 4వసీమ్ 21 1/2 లోని పనిస్థలంలోకి వెళ్లాడు. చటాయి చేస్తుండగా భారీబండ ఆయనపై కూలింది. మిగతా కార్మికులు వెంటనే స్పందించి బండకింది నుంచి అతన్ని బయటికి తీసి సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతడి నడుము కిందిభాగంలో ఎముక ఫ్యాక్చర్ అయ్యిందని, కిడ్నీలకు దెబ్బతగిలిందని గుర్తించిన వైద్యులు కరీంనగర్‌కు రిఫర్ చేశారు.



తిర్పెల్లి రామాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 14: ఆదిలాబాద్‌లోని తిర్పెల్లి రామాలయం ఆవరణలో ఆభవ్య రాముడి సన్నిదిలో కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని నిర్వహించారు.సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కెఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మహిళలు, యువతులు తరలివచ్చి రంగు రంగుల రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లి ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి తన సతీమణి సాయిమౌనారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రకృతి గొప్పతనాన్ని, తెలుగువారి ఔనత్యాన్ని, పండుగ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ఎంతో సందేశాత్మకంగా ముగ్గుల రూపంలో శోభయమానంగా తీర్చిదిద్దిన వారందరు విజేతలేనని, గెలుపు ఎవరిదైనా మంచి వాతావరణంలో జరిగిన పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళలు, యువతులకు మొదటి బహుమతులుగా పట్టు చీరలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికి కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఇందులో మొదటి బహుమతిని స్ఫూర్తి, ద్వితీయ బహుమతిని జి.అంజలి, తృతీయ బహుమతి టి.పల్లవి, నాలుగో బహుమతి డి.లక్ష్మి, ఐదో బహుమతి జె.హర్షితలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, ఆర్యవైశ్య మహిళ మండలి అధ్యక్షురాలు ప్రియాంకమహాజన్, ప్రధాన కార్యదర్శి పడిగెల సుష్మిత, కోశాధికారి గాదేవార్ అశ్విని, బ్రహ్మణ సమాజ్ గాయత్రి మహిళ మండలి అధ్యక్షురాలు స్వరూపరాణి దేశ్‌పాండే, లత టీచర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కేఎస్ఆర్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న కేఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

ఎంపీ టికెట్ కోసం పోటాపోటీ!!

ఉట్నూర్, జనవరి 14: రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం గిరిజనులు పోటాపోటీ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకుంటే విజయం సాధించవచ్చు అని భావిస్తున్న గిరిజనులు టికెట్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జుపటేల్‌ను ఉట్నూర్ మండల కేంద్రంలోని స్వగృహంలో కలిసి బయోడేటా అందించి టికెట్ కోసంసహకారం అందించాలని కోరినట్లు రోషన్ తెలిపారు. ఇదిఇలా ఉండగా జిల్లా పరిశ్రమల శాఖ రిటైర్డ్ జిల్లా అధికారి రాంకిషన్ నాయక్ సైతం ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌ని కలుసుకుని ఆయన కూడా టికెట్ ఇప్పించాలని బయోడేటా అందించారు. ఇదే కాకుండా ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ టీచర్ కనక సుగుణ భుజంగ్‌రావ్ కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది.





ప్రారంభమైన జైలింగు జంగు దీక్షలు

బోథ్, జనవరి 14: మండలంలో జైలింగు జంగు దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివాసీలు వారి ఆరాధ్య దైవమైన లింగు జంగు దేవతల పేరున దీక్షలు తీసుకుంటారు. 41 రోజుల పాటు మాలలు వేసుకుని భక్తి శ్రద్దలతో దీక్షలో పాల్గొంటారు. ప్రతిరోజు ఉపవాస దీక్షతో పాటు భజన కార్యక్రమాలు జరుపుకుంటారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ

బోథ్, జనవరి 14: మండలంలోని కంటిపల్లి గ్రామానికి చెందిన నిర్మల్ డిప్యూటీ కలెక్టర్ మోహన్‌సింగ్ కూతురు మృతి చెందడంతో ఆదివారం మాజీ ఎంపీ పరామర్శించారు. అనంతరం ధనూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సదాశివ్ నానమ్మ మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, బోథ్ మండల సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.


రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఉట్నూర్, జనవరి 14: మండలకేం ద్రంలోని సేయింట్ పాల్ పాఠశాల సమీపంలో ఆదివారం రాత్రి ఎడ్లబండి, బైకు ఢీకొన్న ఘటనలో గిరిజన యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కోలాంగూడకు చెందిన ఇద్దరు యువకులు మడావి చందు(22), అజయ్ బైక్ పై ఉట్నూర్ నుంచి కొలాంగూడకు వెళ్తున్నారు. కాగా, వ్యవసాయ పనులను ముగించుకుని ఒకరు ఉట్నూర్ వైపు వస్తున్నారు. ఇదే క్రమంలో బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారిలో చందు చికిత్స పొందుతూ మృతి చెందగా, అజయ్ ఆసుప త్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ మేరకు ఎస్సై మనోహార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.











ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8 । కనిష్ఠం 15.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 15 జనవరి 2024

'జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి'

బోథ్, జనవరి 14: ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం మార్చి నెలలో నిర్వహించనున్న జన చైతన్య యాత్రను ఆదివాసులు విజయవంతంగా చేయాలని ఆదివాసీ తీగల సమన్వయ కర్త చెంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పాట్నాపూర్, మేడిగూడ, డిప్‌గూడ, చింతగూడ, బాబేరా, కొత్తపల్లి గ్రామాల్లో ఆదివాసులతో సమావేశమై మార్చిలో జరగనున్న సమావేశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాట్నాపూర్ సర్పంచ్ సార్‌మేడిన్ భీమావు, న్యాయవాది పంద్రం శంకర్, నీలాకాంత రావు, గోపాల్, అమృతరావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



● ఉట్నూర్ ఏజెన్సీలో సాగు చేస్తున్న శనగ పంట

● శనగపంటపై కనిపిస్తున్న పచ్చపురుగు

● కాయలోకి తలజొప్పించిన పచ్చ పురుగు

అన్నదాతల.. అగచాట్లు

- జిల్లాలో పెద్దమొత్తంలో శనగ పంట సాగు
- పచ్చపురుగు బెడదతో తప్పని తిప్పలు
- అగమ్యఘోచరంగా మారిన అన్నదాతల పరిస్థితి
- ఈ యేడాది పూర్తిగా తగ్గిన సాగు విస్తీర్ణం
- పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు
- సస్యరక్షణ చర్యలపై అవగాహన
- జిల్లావ్యాప్తంగా 24వేల ఎకరాల్లో శనగ సాగు



ఉట్నూర్, జనవరి 14: ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ఆగచాట్లు తప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో పోటీ పడుతూ ప్రజలకు కావాల్సిన ఆహార ధాన్యాలు మొదలుకొని పప్పుధాన్యాలు అందిస్తున్న రైతుల పరిస్థితి అగమ్యఘోచరంగా మారింది. వర్షాకాలం పంటలలో పత్తి పండించిన రైతులు గిట్టుబాటు ధర రాక అవస్థలకు గురవుతున్నారు. యాసంగి పంటలతోనైనా ఆదాయం వస్తుందని ఆశిస్తున్న రైతులకు అనేక కష్టాలు వచ్చి పడుతున్నాయి. జిల్లాలోని 18 మండలాల్లో రైతులు సుమారు 24వేల ఎకరాలలో యాసంగి పంటల కింద శనగ పంట సాగు చేస్తున్నారు. ఉట్నూర్ ఏజెన్సీలోని ఉట్నూర్ మండలంలో 500 ఎకరాలు, ఇంద్రవెల్లి మండలంలో వెయ్యి ఎకరాలు, నార్నూర్ మండలంలో 250 ఎకరాలు, గాదిగూడ మండలంలో 150 ఎకరాలలో శనగ పంట సాగు చేస్తున్నారు. మొత్తానికి జిల్లావ్యాప్తంగా 24వేల ఎకరాల వరకు శనగ పంట సాగు చేస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది.

ఈయేడు తగ్గిన విస్తీర్ణం

జిల్లాలోని రైతులు శనగ పంట సాగుపై ఆసక్తి తగ్గించడంతో ఈ యేడాది యాసంగి పంటలలో శనగ పంట విస్తీర్ణం తగ్గింది. ప్రభుత్వం గతంలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం ద్వారా రైతులకు నగదు అందిస్తుండడంతో సబ్సిడీ విత్తనాలతో పాటు సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ పరికరాలు పూర్తిగా నిలిపి వేసింది. దీంతో గత సంవత్సరం వరకు 74 వేల ఎకరాల వరకు శనగ పంట సాగు చేసిన రైతుల ఈ సంవత్సరం పూర్తిగా తగ్గించి వేయడంతో అధికారులు వేసిన అంచనాల ప్రకారం ఇప్పటి వరకు కేవలం 24 వేల ఎకరాలలోనే శనగ పంట సాగు కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సొంతగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేస్తున్నడంతో 24 వేల ఎకరాలకు పడిపోయినట్లు తెలుస్తుంది.

పంటల పరిశీలన

ఉట్నూర్ ఏజెన్సీలోని ఉట్నూర్ ఇంద్రవెల్లి గాదిగూడ, నార్నూర్ మండలాల్లోని రైతులు యాసంగి పంట కింద సాగు చేస్తున్న శనగ పంట సాగును వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నారు. రైతులకు కావాల్సిన సూచనలు, సలహాలు అందిస్తున్నారు. సస్యరక్షణ చర్యలు పాటించాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

పచ్చపురుగు బెడద

జిల్లాలోని రైతులు పండిస్తున్న శనగ పంటకు పచ్చపురుగు బెడద ప్రారంభమైంది. ప్రస్తుతం శనగ పంట పూత, కాయ దశకు చేరడంతో పచ్చపురుగు ఆశిస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పురుగుల తల్లి పురుగులు మొక్కల లేత చిగుళ్లపై, శనగ పువ్వు మొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేద పసుపు రంగులో గుడ్లు పెడుతూ.. గుడ్ల నుంచి వెలువడిన పిల్ల పురుగులు మొగ్గల్ని గోకి తింటున్నాయి. ఆ తర్వాత దశల్లో మొగ్గల్ని తొలచి కాయలోకి తలను జొప్పించి లోపల గింజలను తిని డొల్ల చేసి రైతుల పంటలకు నష్టాన్ని కలగచేస్తున్నాయి.

శనగ పంట సస్యరక్షణ

శనగ పంట సస్యరక్షణ కోసం ఎమామెక్టిన్ బెంజోమెట్ 80 గ్రాములు లేదా క్లోరంట్రో నిలిప్రోల్ 60 గ్రాములు లేదా ఫ్లూ బెండ్ ఫైడ్ 50మి.లీ లేదా ప్రొఫెనొపాస్ 400 మి.లీ. ఏదో ఒక మందును 200 లీటర్ల నీటిలో స్ప్రే చేసుకోవడం ద్వారా శనగ పంటను కాపాడుకోవచ్చని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అంతేగాకుండా శనగ పంటలో తెగుళ్ల నివారణకు బాధిత రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.

పచ్చ పురుగుల బెడదతో తప్పని ఇబ్బందులు

: పృథ్వీరాజ్, శనగ రైతు, పులిమడుగు గ్రామం

రెండు ఎకరాల్లో శనగ పంట సాగు చేస్తున్నా. పూత దశలో ఉన్న పంటకు పచ్చపురుగు పట్టి పీడిస్తుండడంతో దిగుబడి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. పత్తి పండించినా పంటకు గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతు శనగ పంట సాగు చేస్తున్నప్పటికీ పచ్చదోమ బెడద పెరిగింది. దీంతో దిగుబడి తగ్గుతుంది అన్న భయం పట్టుకుంది. ఈ విషయమై సంబంధిత వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలి.

అన్నదాతలు అధైర్యపడొద్దు

: రాథోడ్ గణేష్, వ్యవసాయ అధికారి, ఉట్నూర్

శనగ పంటలు పండిస్తున్న అన్నదాతలు అధైర్యానికి గురికావొద్దు. ప్రకృతి వైపరీత్యాలతో పోటీపడుతూ ఉన్న రైతులకు వ్యవసాయ శాఖ అండగా ఉంటుంది. శనగ పంటలో పచ్చపురుగు గుర్తించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. గతంలో కంటే ఈసారి శనగ పంట విస్తీర్ణం తగ్గింది. వ్యవసాయ విస్తరణ అధికారులను క్షేత్రస్థాయికి పంపించి రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు అందిస్తున్నాం.

సంక్షిప్త సమాచారం

సపోట పంట వేలం : పీవో

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 14: ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఉట్నూర్ ఉద్యాన నర్సరీ (హెచ్ఎన్‌టీసీ)లోని సపోట తోట ఫల సాయాన్ని వేలం వేయనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి చాహత్ బాజ్‌పాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ ఉద్యాన నర్సరీలో 128 సపోట చెట్లు ఉన్నాయని, యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేసినట్లు తెలిపారు. సంవత్సరం పాటు రెండు పంటలకు కలిపి వేలం పాట ఉంటుందన్నారు. ఆసక్తి గల వ్యాపారస్థులు సంస్థలు ఈ నెల 19న సాయంత్రం 4గంటలకు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయంలో జరిగే వేలం పాట (ఓపెన్ టెండర్)లో పాల్గొనాలని కోరారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలకు ఉట్నూర్ ఐటీడీఏలోని ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్‌ని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

అంబేడ్కర్ సంఘ కమిటీ ఎన్నిక

ఉట్నూర్, జనవరి 14: ఉట్నూర్ మండల అంబేడ్కర్ సంఘం నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడికి బిరుదుల లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిబోటే ముకుందరావు ఉపాధ్యక్షుడిగా గైక్వాడ్ భారత్, హరీష్ ప్రధాన కార్యదర్శులుగా దూట రాజేశ్వర్, అరకిల్ల పరమేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ వి.రాములు, అచ్చ దేవనందం, విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా వెంకటేష్, కాటం ప్రభాకర్, ఎక్సెక్యూటివ్ మెంబర్స్‌గా రాజ్‌కుమార్, రవి, రోషన్, అజయ్, దివాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు దావుల రమేష్, లింగంపల్లి చంద్రయ్య, అరకిల్ల అశోక్, బండి విజయ్, కాతం రమేష్, కొత్తపెల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.



ఆడె గజేందర్‌ను కలిసిన పార్టీ మండల నాయకులు

'కోసుపటేల్ గూడకు విద్యుత్ సౌకర్యం కల్పించండి'

సిరికొండ, జనవరి 14: కోసుపటేల్‌గూడ గ్రామానికి విద్యుత్ సౌకర్యంతో పాటు, రోడ్డు సౌకర్యం కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదవ్‌పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడె గజేందర్‌ని కలిసి విన్నవించారు. ఆదివారం ఆడె గజేందర్ నివాసంలో ఆయనను కలిసి నూతనంగా ఏర్పడిన కోసుపటేల్ గూడను సందర్శించి తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యంతో పాటు రోడ్డు సౌకర్యం, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కోసుపటేల్ గూడను సందర్శించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, పార్టీ సీనియర్ నాయకులు మాదవ్ పటేల్, కుమ్ర యాదవ్‌రావ్, పెందూర్ లక్ష్మణ్ పటేల్, తదితరులు ఉన్నారు.

నేడే సంబరాల సంక్రాంతి

● వాకిళ్లలో అందమైన రంగవల్లులు ● వాయినాలు ఇచ్చుకోనున్న మహిళలు ● ఇళ్లల్లో విష్ణువుకు ప్రత్యేకపూజలు ● గంగిరెద్దుల సందడి

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 14: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించుకోనున్నారు. దీనిలో భాగంగా అన్నదాత ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ఇళ్లకు చేరిన అనంతరం వచ్చే తొలి పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు ముంగిళ్లల్లో రంగురంగుల ముగ్గులతో వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి శోభాయమానంగా అలంకరించి చిన్నలు, పెద్దలు, మహిళలు, యువతులు, యువకులు ఇంటిల్లి పాది పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. ఉదయం వాకిట్లలో రంగు రంగుల ముగ్గులు వేసిన మహిళలు, యువతులతో జిల్లాలో కోలాహలం నెలకొంది. కాగా మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో తమ ఇండ్లలో ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకొని విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి భోగి పండుగను జరుపుకున్న ప్రజలు ఒకపక్క గౌరీ వ్రతాలు.. మరోపక్క బొమ్మల కొలువులు నిర్వహించడంతో అంతటా సందడి వాతావరణం నెలకొంటుంది. అంతేకాకుండా కనుమ పూజలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అటు ఇంటింట సిరిసంపదలు అందించే ఈ సంక్రాంతి పండుగ సరదాలను, సందడిని తెచ్చి పెట్టింది. హరిదాసుల సంకీర్తనలు, గంగి రెద్దుల విన్యాసాలు, పిండి వంటల గుమగుమలు, గగన విహారంలో గాలిపటాలు అప్పుడే మొదలయ్యాయి.దీంతో జిల్లాలో ప్రజలు ఎంతో సంబురంగా వారి అనుబంధాలు, ఆత్మీయత, ప్రేమ పూర్వక పలుకరింపులతో పల్లెలు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. మరో పక్క కొత్త అల్లుళ్ల అత్తారింటికి, ఉద్యోగులు, చదువు కోసం పట్నం వెళ్లిన వారంతా పుట్టింటి బాట పట్టడంతో అంతా సందడి నెలకొంది. సంక్రాంతి పండుగ పర్వదినంతో పట్టణంలోని, గ్రామాల్లోని ఇండ్ల ముందర రంగ వళ్లలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.నేడు మకర సంక్రాంతి పండుగను ప్రజలు ఎంతో సంబురంగా జరుపుకునేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే భోగి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించేందుకు ఇళ్లల్లో పిండి వంటలు చేసి సిద్ధంగా ఉంచుకున్నారు.



గాలిపటాలను కొనుగోలు చేస్తున్న యువకులు, పిల్లలు



ఇళ్లలో సకినాలు, అప్పాలు చేస్తున్న మహిళలు



రంగు ముగ్గులను కొనుగోలు చేస్తున్న మహిళలు



వాయినాల కోసం వస్తుసామగ్రి కొనుగోలు చేస్తూ..

ప్రచార రథాన్ని సాగనంపిన మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, జనవరి 14: ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతరను పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని ఫిబ్రవరి 9వ తేదిన మెస్రం వంశీయుల మహా పూజలతో నాగోబా జాతర ప్రారంభించనున్నారు. పుష్యమాసం ప్రారంభంలో కనిపించే నెలవంకను శని వారం రాత్రి మెస్రం వంశీయులు తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించి నాగోబా దేవత మహాపూజల వివరాలను తెలిపే నాగోబా జాతర ప్రచార రథ యాత్రను ఆదివారం ప్రారంభించారు. కేస్లాపూర్ గ్రామంలోని పురాతన నాగోబా ఆలయం (మురాడి)లో మెస్రం వంశీయులు సమావేశం నిర్వహించి నాగోబా జాతర ప్రచార రథం బన చేసే తేదీలను ఖరారు చేశారు. ఈనెల 21న పవిత్ర గంగాజలం కోసం పాదయాత్రతో బయలు దేరేందుకు నిర్ణయించారు. ప్రచార రథం (ఎద్దుల బండిని) ఏడు రోజుల పాటు ఏయే గ్రామాలకు వెళ్లాలో మెస్త్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావు పటేల్ సమక్షంలో చర్చించారు. పురాతన నాగోబా ఆలయం (మురాడి)లో సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేసి రథనాన్ని సాగనంపారు. పోలిమేరలో కటోడ కోసేరావు, ప్రధాన్ మెస్త్రం దాదారావు సంప్రదాయ రీతిలో నేలపై తంబాకు, బీడీలు వేసి అక్కడి నుంచి నాగోబాను మొక్కుకున్నారు. తరువాత ప్రచార రథం (ఎద్దులబండి)లో కోటోడ కోసు, ప్రధాన్ మెస్రం దాదారావు కూర్చోని గ్రామాల ప్రచారానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావు పటేల్, ఆలయ కమిటీ ఛైర్మన్ మెస్రం తుకారం, మెస్రం వంశీయులు చిన్ను పటేల్, బాజీరావు పటేల్, కోసేరావు కటోడ, కోసు కటోడ, దాదారావు, లింబారావు, దేవ్‌రావు, నాగోరావు, హనుమంత్‌రావు, గణపతి, తిరుపతి, నాగ్‌నాథ్, ఆనంద్‌రావు, జంగు బాపూ, తదితరులు పాల్గొన్నారు.

● త్వరలో ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి : ఎమ్మెల్యే బొజ్జు

ఇంద్రవెల్లి: మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువు దీరిన నాగోబా ఆలయ మురాడి పనులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మెస్త్రం వంశీయులతో కలిసి ఆదివారం పరిశీలించారు. దీనిలోభాగంగా ముందుగా మురాడి ఆలయంలో నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెస్త్రం వంశీయులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల చివరి వారంలో ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద స్మృతి వనంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన నాగోబా మురాడి ఆలయాన్ని ప్రారంభించే అవకాశాలున్నాయని తెలిపారు. మిగిలిన మురాడి ఆలన నిర్మాణ పనులను ఈనెల 20వ తేదీ వరకు త్వరితగతిన పూర్తి చేయాలని మేస్త్రీలను ఆయన ఆదేశించారు.



ప్రచార రథాన్ని సాగనంపుతున్న మెస్రం వంశీయులు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఆలయంలో భక్తుల సందడి

నిపానిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

భీంపూర్, జనవరి 14: మండలంలోని నిపాని గోధా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం జాతరలో పిల్లలు సందడి చేశారు. ఈనెల 17న స్వామి వారి కల్యాణం ఉంటుందని శివ దత్త గిరి మహారాజ్ తెలిపారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని గ్రామపెద్దలు గంగాధర్ రెడ్డి, నారాయణరెడ్డి, మార్చెట్టి లింగన్న, మార్చెట్టి అనిల్, రాజేశ్వర్ కోరారు.

'గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి'

ఇంద్రవెల్లి, జనవరి 14: గ్రామీణ ప్రాంత యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు రాంరెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని వాల్గొండ గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్పంచ్ జుగాదిరావు, గ్రామ పెద్దలతో కలిసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో పొల్లుగూడ, భైర్‌గూడ, అందుగూడ గ్రామాల యువత హాజరై కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.